కథ

# నిప్పులేని పొగ


• వసుంధరా మూర్తి •


## ప్రయాణపు బడలిక తీరేలా మూడు గంటలపాటు నిద్ర తరువాత మెలుకువ వచ్చింది పద్మకి! పరిసరాలకేసి కాసేపు అయోమయంగా చూసింది.

మరుక్షణం వాస్తవంలోకి వచ్చి నవ్వుకుంది. మెళ్ళో పచ్చటి పసుపుతాడుకి మిలమిలా మెరుస్తున్న మంగళ సూత్రాలు తీసి చూసుకుంది. కృష్ణమోహన్ రూపం కళ్ళముందు మెదిలింది

ఉదయం ఇంటికి రాగానే ఇద్దరూ షాంపూతో తలారా స్నానం చేసాక హోటల్ కి వెళ్ళి భోజనం చేసారు. ఆ వెంటనే పద్మని ఇంట్లో దింపి "కాస్త అర్జెంట్ పనుంది, వెళ్ళి రెండు గంటల్లో వచ్చేస్తాను. అంతవరకు తలుపులు వేసుకుని నువ్వు నిద్రపో! భయం లేదు" అని చెప్పి కృష్ణమోహన్ ఎటో వెళ్ళాడు.

అతను వెళ్ళిన కాసేపటికే పత్రిక తిరగేస్తున్న పద్మకి తనకి తెలియకుండానే గాఢనిద్ర పట్టేసింది!

'ఆయన వచ్చేస్తారు! మొహం కడుక్కుని... తల దువ్వుకుని...' అనుకుంటూ పెరట్లోకి వెళ్ళింది పద్మ.

ఆ లోగిలిలో అద్దెకుండే ఆడవాళ్ళంతా మామిడి చెట్టు కిందచేరి పెద్ద పెద్ద పళ్ళేలలోను, చేటల్లోను పోసి తెచ్చుకున్న బియ్యం ఏరుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు!

ఒక్క క్షణం అలా నిలబడింది పద్మ!

"పొద్దున్నే అలా దిగాడో లేదో... కొత్తభార్యతో ముద్దూ ముచ్చటా, ఓ అభిమానం ఏవీ లేకుండా కొత్త చోట ఆ పిల్లనింట్లో ఒంటరిగా వదిలేసి ఎలా వెళ్ళిపోయాడో!" అంటోంది ఒకావిడ.

"లేకపోతే అది పూరుకుంటుందా?" అంది మరో ఆవిడ వ్యంగ్యంగా.

"అది పూరుకున్నా లేకపోయినా పదిరోజుల్నుంచీ పూళ్ళో లేడుగా... ఆగలేక ఇతనే పరిగెత్తి వుంటాడు."

"అలాంటివాడు పెళ్ళెందుకు చేసుకున్నాడు' పున్న పెళ్ళాన్ని చంపేసింది చాలక..."

"ఎందుకంటారేమిటి? వండి పెట్టడానికి, సేవలు చేసి ఇల్లు చూసుకోవడానికి ఒకత్తి వుండాలిగా!"

"పాపం! వాళ్ళకి ఇతని గురించి ఏమీ తెలిసుండదు. అన్యాయంగా పిల్లగొంతు కోసారు!..."

అవన్నీ వింటూవుంటే కళ్ళు తిరిగినంత పనైంది పద్మకి!

"ఏమిటి వాళ్ళంతా అనుకునే మాటలు? ఎవరి గురించి? వారి గురించేనా? అవన్నీ నిజమేనా?... లేకపోతే నిద్రలో కలగంటున్నానా?"

గుండె బరువెక్కింది ఆమెకి!

పద్మకి, ఆమె తల్లిదండ్రులకి, కృష్ణమోహన్ కి రెండోపెళ్ళి అని తెలుసు! మొదటి భార్య పోయింది! పిల్లలు లేరు. వయసులో మరీ పెద్దవాడు కాదు. మంచి సంపాదన వుంది అని పద్మనిచ్చి పెళ్ళి చేసారు!

పద్మకూడా అతని అందం చూసి ఒప్పుకునే కాని తెలియదు. రెండో పెళ్ళివాడని. అదొక్కటే లోపం తప్ప ఎంచతగ్గవేమీ లేవు అనుకుంది.

కాని... ఇప్పుడిలా వింటూంటే...

షాకయిపోయింది పద్మ!

పెళ్ళిచేసుకుని భర్తతో తిరుపతివెళ్ళి దేవుడి దర్శనం చేసుకుని అతని ఇంటికి 'తనిల్లు' అనుకుంటూ వచ్చింది.!

కొత్తకాపురం గురించి కమ్మని కలలు కంటున్న పద్మకి వాళ్ళ మాటలు భయా కలిగించాయి.

అచేతనంగా కొన్ని క్షణాలు గడిపి, తను వచ్చిన పనే మర్చిపోయి గదిలోకి వెళ్ళి మంచం మీద వ పోయింది!

ఆమెకే తెలియకుండా కన్నీళ్ళు ధారలు కడుతూ వుండగా కాలింగ్ బెల్ మోగింది!

పులికిపడింది పద్మ!

కళ్ళు తుడుచుకుని, తల సవరించుకుని తలుపు తీసింది.

ఎదురుగా కృష్ణమోహన్!

"సారీ! వెరీసారీ పద్మా! నిన్ను ఒంటరిగా వదిలి వెళ్ళాల్సి వచ్చింది" అపాలజీగా చెప్పాడు.

వెనకాల పదిహేను పదహారు ఏళ్ళ కుర్రాడు ఏవో పేకెట్లు, బాస్కెట్టు తెచ్చి లోపల పెట్టాడు.

ఆ కుర్రాడే ఇల్లంతా శుభ్రంచేసి, నీళ్ళు నింపాక అతనికి ఫ్లాస్కు ఇచ్చి 'కాఫీ తెమ్మని' పంపాడు. పని కుర్రాడు వెళ్ళగానే తలుపులు మూసి పద్మ

●●●

కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ


●●●

## కథ

•••

**కొత్త కాపురం గురించి కలలు కంటున్న పద్మకి వాళ్ళ మాటలు భయాన్ని కలిగించాయి.**

•••



ని దగ్గరకి తీసుకుంటూ ''అలా వున్నావేం? తల నెప్పా?'' అడిగాడు ఆప్యాయంగా

'లేదన్నట్టు' తలాడించి, అతని చేతుల్లోంచి తప్పించుకుంది.

దుఃఖం వచ్చేసింది పద్మకి!

ఆమె కన్నీళ్ళు చూసి కలవరపడ్డాడు కృష్ణ మోహన్!

## కథ



### ముద్దు సీను ప్రభావం

'సన్నీడియోల్' తన చిత్రాలలో ముద్దు పెట్టుకొన్న సీనుంటే చాలు హిట్ అవ్వటం ఖాయం అని అంటున్నాడు. త్రిదేవ్‌లో మాధురీని, బేతాబ్‌లో అమృతని, అర్జున్‌లో డింపుల్‌ని, లుటెరేలో జూహీ చావ్లాని ముద్దు పెట్టుకోవటం వల్లనే ఆ చిత్రాలన్నీ విజయవంత మయ్యాయట. 'దామిని' చిత్రంలో మీనాక్షిశేషాద్రిని ముద్దు పెట్టుకోని కారణంగానే విజయవంతం కాలేదని అంటున్నాడు.

"మీ వాళ్ళ మీద బెంగా? లేక కొత్తచోటని భయపడ్డావా?... కాకపోతే వంటరిగా వదిలి వెళ్ళానని నా మీద కోపమా?...

నీకు విశ్రాంతి కావాలి! నేనుంటే కుదరదని వెళ్ళాను గాని, నువ్వు మరోలా అనుకుంటావనుకుంటె వెళ్ళేవాడినే కాదు".

ఎన్నడిగినా ఎంత బ్రతిమాలినా సమాధానం లేదు పద్మ నుంచి.

స్వీట్స్, టిఫిన్ బలవంతంగా కృష్ణమోహనే తినిపించాడు పద్మచేత.

కాఫీ కప్పులో పోసి అందిస్తూ, "సినిమాకి వెళ్దామా?" అడిగాడు.

'వద్దన్నట్టు' తల అడ్డంగా ఆడించింది!

అతన్ని సూటిగా అడిగే చనువు, ధైర్యం రాలేదింకా! అలా అని బాధని భరించడం కూడా కష్టంగా వుంది ఆమెకి. ఏం చెయ్యాలో, ఏమి చెయ్యకూడదో తెలియడం లేదు! ఎదురుచూడని శరాఘాతం తగిలిన దానిలా దిగులుగా కూర్చుంది. ఎంతసేపటికీ పరాయి ఇంట్లోకి వచ్చిన దానిలా మొహమాటంగా కూర్చున్న పద్మని చూసి, "అరె! మనింటికి వచ్చేసాక నా దగ్గర సిగ్గు తొలగిపోడం పోయి ఎక్కువయినట్టుందేవిటి?... ఇదిగో ఇది మనింట్లో గడపబోయే మొదటిరోజు కోసం ప్రత్యేకంగా కొన్నాను. నీకు బావుందా? స్నానం చేసి కట్టుకునిరా" అంటూ ఆమె వళ్ళో అందమయిన బెనారస్ కాటన్ చీర పెట్టాడు.

ఇంకా అలానే కూర్చున్న పద్మని చూసి, "ఈదేవి కరుణించాలి అంటె ఇంకా ఏమేమీ కానుకలు సమర్పించుకోవాలీ భక్తుడు" చిలిపిగా చూస్తూ భుజాల చుట్టూ చేతులు వేసాడు కృష్ణమోహన్.

ఇది వరకులా గుండె ఝల్లుమనలేదు, తనువు పులకించలేదు! పైగా అతని స్పర్శ అయిష్టాన్ని కలిగిస్తోంది!

అతను కౌగిలి బిగిస్తున్నకొద్దీ పద్మకి అసహనం అధికం కాసాగింది! విసురుగా అతని బంధం విడిలించుకుని సోఫాలో కూలబడి ఏడవసాగింది!

"ఏమిటిది చిన్నపిల్లలా! వంట్లో బాగాలేదా? ఏమిటి నీ బాధ? నాకు చెప్పు! నేను వచ్చినప్పటి నుండి అదోలా వున్నావు. ముఖ్యంగా నేనంటే అయిష్టంగా వున్నావు. కారణం ఏమిటి చెప్పు?" ఎంతో ఓర్పుగా, లాలించి, బుజ్జగించి కృష్ణమోహన్ అడుగుతూ వుంటె,

ధైర్యం చేసి నోరు పెగల్చుకుని అడిగింది పద్మ. "ఆవిడ... అదే మీ మొదటి భార్య ఎలా పోయారు?" అని.

అతను ఆశ్చర్యంగా అనుమానంగా అదోలా చూసాడు.

"ఈ టైములో ఆ ప్రసక్తి ఎందుకు?" అడిగాడు.

"తెలుసుకోవాలని!... ఏదయినా జబ్బుచేసి పోయారా? లేక ..."

"నళిని మరణం గురించి నీకు అప్పుడే ఎవరో ఏదో చెప్పారు కదూ?" సూటిగా చూస్తూ, గంభీరంగా అడిగాడు.

ఖంగారుపడింది పద్మ.

"లేదు! లేదు! ఎవరూ చెప్పలేదు! కాని ఆవిడ మరణం... నలుగురూ చెప్పుకునేలా..."

"అవును! నలుగురూ చెప్పుకునేలాగే మరణించింది".

"ఆత్మహత్య చేసుకుని" స్పష్టంగా నిదానంగా చెప్పాడు.

●●●

**ఆమె కన్నీళ్ళు చూసి కలవరపడ్డాడు కృష్ణ మోహన్.**

●●●

మళ్ళీ అతనే చెప్పాడు. "అన్నీ నీకు చెప్పాలనే అనుకున్నాను. కాని ఇంత తొందరగా... నీలో సిగ్గు దొంతరలు జారకుండాను, పెళ్ళికూతురు ముద్రలు మాయకుండానే చెప్పవలసి వస్తుందని మాత్రం అనుకోలేదు.

సరే! ఎలాగూ ఆటాపిక్ నువ్వే తెచ్చావు. పైగా నీ ప్రవర్తనకీ, ఆ విషయానికీ సంబంధం వున్నదనే నా అనుమానం! పూర్తిగా చెప్తాను విను".

సిగరెట్ వెలిగించి సోఫాలో కూర్చున్నాడు!

"పద్మా! వివాహం మీద, వైవాహిక జీవితం మీద నాకు కొన్ని ఆశయాలు, అభిప్రాయాలు వున్నాయి.

నా ఆశయాలకి తగినదని భావించే నళినిని ఏరి కోరి పెళ్ళి చేసుకున్నాను.

నళిని కూడా ఉద్యోగం చేసేది! సినిమాలు, షికార్లు, హోటల్స్‌లో డిన్నర్లు... ఇంటి అలంకరణ అన్నిటిలో మా ఇద్దరి అభిప్రాయాలు, అభిరుచులు ఒకటే!

లైఫ్‌లో ఎంతో థ్రిల్! దేనికీ లోటు లేదు!

కాని—

మోజు తీరాక, రక్తంలో వేడి తగ్గాక ఇద్దరికీ, ఇది కాదు లైఫ్ అంటె అని అనిపించసాగింది! లోటు ఏమిటో, అప్పుడు తెలిసింది!

ఆ లోటు ఇంట్లో పారాడే పిల్లలు!

మా ఇద్దరికీ కూడా పిల్లలంటే ఎంతో ఇష్టం! నాకు మరీ మరీ ఇష్టం!

పిల్లలు పుట్టడం మొదలు వాళ్ళకి పాలు పట్టడం నుంచి, వాళ్ళ చదువులు - పెళ్ళిళ్ళు — ఉద్యోగాల దాకా ఎన్నో విషయాలు చర్చించే వాడిని నళినితో!

వచ్చీరాని పసివాళ్ళ ముద్దుమాటలు వినడానికి తహ తహలాడేవాడిని! పసిపాప ఏడుస్తున్నట్టు... వస్తువులు పాడుచేసి అల్లరి చేస్తున్నట్టు... పిల్లలందరూ పోట్లాడుకుని ఒకరి మీద మరొకరు కంప్లెయింట్ చేస్తున్నట్టు... ఇలా ఎన్నెన్నో వూహించుకునే వాడిని.

మురిపెం తీరడానికి వాళ్ళ పిల్లల్ని — వీళ్ళ పిల్లల్ని చేరదియ్యడమే గాని, మూడేళ్ళు గడిచినా నళినికి పిల్లలు పుట్టే చిహ్నాలు లేవు! నిరాశతో స్తబ్దుగా అయిపోయింది నళిని!

వెచ్చగా పడుకోతగ్గ చలిరాత్రులలో సైతం నన్ను దూరంగా నెట్టేసేది విరక్తితో!

'మనకి ఎంత వయసుందని ఇప్పుడే అంత బాధ పడ్తున్నావు?' అని అనునయించాను.

తర్వాత ఇద్దరం డాక్టర్లచేత అన్ని పరీక్షలూ చేయించుకున్నాము. నాలో లోపం లేదు! కాని, జీవితంలో తల్లి అయ్యే అవకాశం లేదు నళినికి!

నాకు చాలా బాధ కలిగించిందీ విషయం! చాలా సేపు తేరుకోలేకపోయాను. కళ్ళముందు ఎడారి కనిపించింది!

'చిల్డ్రన్ ఆర్ సాల్ట్ ఆఫ్ ద లైఫ్' అన్నారు హెచ్.డబ్ల్యు. లాంగ్ ఫెలో!

'వంటకంలో ఉప్పు ఎలాంటిదో జీవితంలో పిల్లలు అలాగ' అని అర్థం!

తనకి పిల్లలు పుట్టే అవకాశం లేని విషయం నళినికి తెలియకుండా జాగ్రత్తపడ్డాను! తెలిస్తే ఇంకా డిప్రెస్ అయిపోతుందని!

పెళ్ళయిన పదేళ్ళ తర్వాత పదహారేళ్ళ తర్వాత పిల్లలు కలిగిన దంపతుల గురించి చెప్పి వూరడించాను.

చివరికి... నళిని ఏం చేసిందో తెలుసా?

నాలోనే ఏదో లోపం వుందని భావించి, తన కొలీగ్‌తో సంబంధం పెట్టుకుంది! అది మా ఇంట్లో... నా కళ్ళతో చూడవలసి రావడం నా దురదృష్టం!

పిల్లల కోసం నళిని అలాంటి తప్పుడు మార్గం ఎన్నుకుంటుందని నేను కలలో కూడా వూహించలేదు!

భార్యని ఆ స్థితిలో చూసిన మగాడు ఎవడైనా ఏ చర్యా లేకుండా వుండగలిగేడంటే వాడు మనిషే కాదు!

●●●

## ఎవ్వరేది చెయ్యమని చెప్తే అది చెయ్యడం తప్ప నేనేం చేస్తున్నానో నాకే తెలియదు.

●●●

మనిషన్నాక బాధ కలగడం, ఆవేశం... కోపం లాంటివి రావడం చాలా సహజం! కాకపోతే ఆ వుద్రేకంలో కొ[illegible]రు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఆ మని[illegible] దారుణంగా బాధించి శాంతిం[illegible]

కొ[illegible]మయాల్లో అలాంటి స్థితిలోనే హత్యలు జ[illegible]యి కూడా!

చాలా కొద్దిమంది ఆ భావావేశం తగ్గాక స్థిమితంగా ఆలోచించి సంస్కారంతో క్షమించగలరు! లేకపోతే తేలికపాటి శిక్ష విధించవచ్చు!

ఆ క్షణంలో ఎంత కోపం, అసహ్యం కలిగినా నేను వివేకంగానే ప్రవర్తించాను. నళినిని కొట్టలేదు! తిట్టలేదు! రభస చెయ్యలేదు!

నళిని మాత్రం తప్పుచేసిన భావంతో సిగ్గుపడింది, భయపడింది! కేవలం పిల్లల మీద కోరికే తనచేత ఈ తప్పు చేయించే సాహసం చేసిందని భోరున ఏడుస్తూ చెప్పింది!

నేను ఉప్పూ, కారం తినే మామూలు మనిషిని! ఆ స్థితిలో నళిని మీద కలిగిన అసహ్యం తుడిచేసుకోలేకపోయాను!

నళినిని ఇష్టపడ్డాను. ప్రేమించాను. అభిమానించాను. సాధారణంగా మగాడు భార్యవల్ల పిల్లలు కలగకపోతే ఆ కారణంతో మరో పెళ్ళి చేసుకుంటాడు! కాని నేను ఆ పని చెయ్యలేదు. చెయ్యాలని అనుకోలేదు. అలాంటిది నళిని... అదీ... ఆ విధంగా చెయ్యడం నేను క్షమించలేకపోయాను.

ఆ క్షణం నుంచీ నేను నళినితో మాట్లాడ్డం మానివేసాను.

'తనని మన్నించి కనీసం మాట్లాడమని' కాళ్ళావేళ్ళాపడింది! బతిమాలింది! ఏడిచింది!

నేను మాత్రం ఏమీ కానట్టు మామూలుగా ప్రవర్తించలేకపోయాను. ఇంట్లో అన్నం తినడం మానేసాను. కాఫీ, టిఫిన్, భోజనం అన్నీ హోటల్లోనే! నా మంచం వేరే గదిలోకి మార్చుకున్నాను. ఏ పనిలోను నళిని ప్రసక్తి లేకుండా జాగ్రత్త పడ్డాను!


నళిని వండుకోలేదని, తినలేదని పసి గట్టిన రోజు హోటల్ నుంచి కారియర్ తెచ్చి తన గదిలో పెట్టేవాడిని. అంతకు మించి మా మధ్య అనుబంధం లేదు!

ఇరుగు పొరుగుల దృష్టిలో పడకుండా వుండవలసిన వేళల్లో ఇంట్లోనే వుంటున్నాను. అదీకాక నళిని బాధ్యత మాత్రం నాదే! ఆ విషయం నేను మర్చిపోలేదు!

తనేదయినా చెప్పబోతే వినకుండా దూరంగా పోతున్నానని, నళిని కూడా మాట్లాడకుండా అత్యవసర విషయాలు కాగితం మీద వ్రాసి నా దిండు క్రిందో, నా షేవింగ్ సెట్‌లోనో, షర్టు జేబులోనో పెట్టేది!

పదిహేను రోజులు గడిచాయి!

'ఇలా ఎన్నాళ్ళు? ఏం చెయ్యాలి?' అని తీవ్రంగా ఆలోచిస్తున్నాను. సమాధానం దొరకడం లేదు.



## మిఠాయి పంచిన వినోద్‌ఖన్నా

'సంజయ్ దత్'ను బెయిలు మీద విడుదల చెయ్యటం అతని కుటుంబ సభ్యులతో పాటు పరిశ్రమలోని చాలా మందికి ఆనందం కలిగింది. మాధురీ దీక్షిత్‌ని ప్రక్కన పెడితే వినోద్‌ఖన్నా తన ఆనందంలో 'డాల్' షూటింగ్‌లో యూనిట్ సభ్యులందరికీ మిఠాయి పంచాడట.



## అమొల్ పలేకర్ ప్రేమ

నటుడు, దర్శకుడు 'అమొల్ పలేకర్' తన టీ.వి. సీరియల్ 'మృగనయని'లోని అందమైన కళ్ళున్న పల్లవీ జోషి ప్రేమలో పడ్డాడట. ఆ ప్రేమను నిరూపించుకొనేందుకు తన తాజా సీరియల్ 'కచనార్'లో కూడా ఆమెనే హీరోయిన్‌గా తీసుకున్నాడు. అతని మాట ఎలావున్నా, కొన్ని వారాలపాటు బుల్లి తెరమీద కనిపించే అవకాశం మళ్ళీ దొరికినందుకు తెగ ఆనందపడుతోందట.

---

ఈలోగా నా ఫ్రెండ్ చెల్లెలుకి ఆమె భర్తవల్లి పరిపడక విడాకులు ఇప్పించే, బాధ్యత ఒకటి నా మీద పడింది. అతను కెనడాలో వుండడం వల్ల! ఆమెకి విడాకులు ఇప్పించి కెనడా పంపించాలి! నాకు తెలిసిన లాయరుతో మాట్లాడి ఆ ఏర్పాట్లు చేసాను.

ఆ సందర్భంలో రెండుసార్లు కోర్టుకి కూడా వెళ్ళవలసి వచ్చింది! ఆమెకి విడాకులు మంజూరు అయ్యాయి! తర్వాత ఆ అమ్మాయిని వెంటపెట్టుకుని వెళ్ళి వీసా, మైగ్రేషన్ వ్యవహారాలు చూసాను. ఫ్లైట్ టిక్కెట్ కొనడం అయ్యాక ఊపిరి పీల్చుకున్నాను.

ఆ రోజు ఆమెని ఫ్లైట్ ఎక్కించి ఇంటకి వచ్చాను!

ఇరుగు పొరుగు అంతా మా ఇంట్లోనే వున్నారు! నళిని పరిస్థితి సీరియస్‌గా వుంది!

డాక్టరు చెప్తున్నాడు "ఇది సూసయిడ్..."

ఆయన మాటలు పూర్తిగా వినకుండానే నళినిని హాస్పటల్‌కి తీసుకువెళ్ళే ఏర్పాట్లు చేసాను.

ఏ కాస్తకొన ఊపిరి వున్నా నళినిని బ్రతికించుకో గలననే నా నమ్మకం! కాని... నా నమ్మకాన్ని వమ్ము చేస్తూ వెళ్ళిపోయింది నళిని!

ఆహార లోపం, నిద్రలేమిలతో బలహీనంగా వున్న నళినిని తేలిగ్గానే వశపరచుకుని ఆమె కోరుకున్న గమ్యానికి చేర్చాయి నిద్ర మాత్రలు!

నా మట్టుకు శూన్యం! అంధకారం!

ఎవరేది చెయ్యమని చెప్తే అది చెయ్యడం తప్ప నేనేం చేస్తున్నానో నాకే తెలియదు! నా మట్టుకు ఏం జరుగుతుందో అంతకన్నా తెలియదు!

నేను ఆఫీసుకు వెళ్ళడం మొదలుపెట్టాక తెలిసింది నాకు, నాపై అల్లబడ్డ కట్టు కథల గురించి!

వాటి సారాంశం. 'నాకో ప్రియురాలు వుందని, ఆమెకోసం నళినికి విడాకులు ఇవ్వబోయానని, అది వీలవక నేనే నళినికి పాయిజన్ ఇచ్చానని!'

'కాదని' నన్ను నేను ప్రూవ్ చేసుకోవడానికి నా దగ్గర ఆధారం వుంది! అది, నిద్రమాత్రలు వేసుకునే ముందు నళిని నా పేర వ్రాసిన సుదీర్ఘమయిన ఉత్తరం!

'నా ప్రేమ, అభిమానం లేకుండా తను జీవించలేనని, నాకు ద్రోహం చేసినందుకు పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నానని, పిల్లలు పుట్టకపోవడానికి కారణం తనలోని లోపమేననే విషయం తెలిసి మరీ క్రుంగిపోయాననీ, నేను మళ్ళీ పెళ్ళి చేసుకుని భార్యా పిల్లల్తో జీవించడమే తన అంతిమ కోరికని' ఎన్నో విధాల వేడుకుంటూ వ్రాసింది.

ఆ ఉత్తరం చూపించి వాళ్ళనోళ్ళు మూయించవచ్చు! కాని, నేను అమితంగా ప్రేమించి, ఆరాధించిన నళినికి... ఆమె చనిపోయినా సరే, కళంకం రావడం నాకు ఇష్టం లేదు. నా భార్యగా ఆమెకేవిధమైన మచ్చ పడకూడదు. తను లోకం దృష్టిలో మంచిగానే వుండాలి! అదీ నా కోరిక!

అందుకే వచ్చిన నిందని మౌనంగా భరించాను. నేను మగవాడిని! నన్ను ఎన్ని అనుకున్నా నా మనుగడకి పెద్ద ఇబ్బంది వుండదు!

నళిని ఆఖరి కోరిక తీర్చడం కోసం, పిల్లల మీద నాకున్న ఆశ, ఆపేక్షల వల్ల నళిని పోయిన రెండేళ్ళకి పెళ్ళి చేసుకుందామని నిర్ణయించుకున్నాను.

నా భార్యగా ఎవరు వచ్చినా ఆమెకీ విషయాలన్నీ వివరంగా చెప్పాలనే నా ఉద్దేశ్యంగాని, ఏదీ దాచాలనేది నా అభిప్రాయం కాదు! నా మీద నమ్మకం లేకపోతే, ఇవిగో ఇవి మా డైరీలు! ఇద్దరికీ డైరీ వ్రాసే అలవాటు వుంది! ఈ డైరీలు, ఉత్తరాలు చదివి నా మీద నమ్మకం వుంటేనే నాతో కాపురం చెయ్యి!... నీ యిష్టం!... బలవంతం లేదు!"

చెప్పడం ముగించి కళ్ళు మూసుకుని సోఫాలోనే పడుకున్నాడు కృష్ణమోహన్!

తెల్లవారే దాకా అవన్నీ చదువుతూ కూర్చుంది పద్మ!

★ ★ ★ ★ ★

సూర్యోదయానికి కాస్త ముందుగ నిద్రలేచి కాఫీ, అందిస్తున్న పద్మలోకి లోతుగా చూసాడు కృష్ణమోహన్!

అతనికేసి ప్రేమగా ఇష్టంగా చూస్తూ ఆలోచిస్తోంది. 'ఇతని స్థానంలో ఆడదే వున్నట్టయితే ఎంత గొడవ చేసేది? ఎందరి సానుభూతి సంపాదించుకునేది' అతన్ని ఎన్ని విధాల పీడిన పడేసేది!

మగవాడు గనగ అలా చెయ్యకపోగా ప్రేమించిన పడతికోసం తన పరువు ప్రతిష్టలని త్యాగం చేసాడు! ఎంతటి విశాల హృదయం? ...."

"ఏమిటి అలా చూస్తున్నావు?" పద్మ మొహంలోని భావాల్ని చదివి మెరుస్తున్న కళ్ళతో అడిగాడు.

"నళిని చాలా దురదృష్టవంతురాలు! నేను మాత్రం నా అదృష్టాన్ని ఎటువంటి పరిస్థితిలలోనూ జారవిడుచుకోను" చెప్పింది పద్మ, అతని గుండెల మీద వాలి అతనిని పెనవేసుకుపోతూ! ●

●●●

**నా మీద నమ్మకం వుంటేనే నాతో కాపురం చెయ్యి!... నీయిష్టం! బలవంతం లేదు!**

●●●